
ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 29-07-2025 పేజీలు : 6

వరంగల్, జూలై 28: సహకార సంఘాల నుంచి ఇఫ్కో ఎరువులను కొనుగోలు చేసే ప్రతీ రైతుకు ఆ సంస్థ ఉచితంగా సంకటహరణ బీమా పథకాన్ని వర్తింపజేస్తోంది. రైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. సంస్థ ఎరువులను కొనుగోలు చేస్తే చాలు ప్రమాదాల్లో మృతి చెందినా, అంగవైక ల్యం సంభవించినా వారికి ఈ బీమా వర్తిస్తుంది. ప్రాథమికంగా రైతులు సహకార సంఘాల ద్వారా ఇఫ్కో ఎరువులను కొనుగోలు చేయాలి. వీటిని కొనుగోలు చేసిన రైతు ప్రమాదవశాత్తు మరణిస్తే వందశాతం, రెండు అవయవాలు కొల్పోతే 50 శాతం, ఒక అవయవం కోల్పోతే 25 శాతం బీమా పరిహారం అభిస్తుంది. కొనుగోలు చేసిన నెల రోజుల నుంచి 12 నెలల వరకు ఈ బీమా ప్రయోజనం ఉంటుంది. రహదారి ప్రమాదాలు, నీటిలో మునిగిపోవడం, పాముకాటు, గ్యాస్ సిలిండర్ పేలడం, అగ్ని యంత్రాలవల్ల కలిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుంది.



# అన్నదాతలకు ధీమా 'ఇఫ్కో సంకటహారణ బీమా'

- సహకార సంఘాల ద్వారా ఎరువులు తీసుకున్న రైతులకు వర్తింపు - కొనుగోలు చేసిన నెల రోజుల నుంచి 12 నెలల వరకు - అత్యధిక పరిమితి రూ. రెండు లక్షలు



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

2 లో..

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ విజయకేతనం ఎగురవేయాలి

- జిల్లా బీజేపీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి - వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు బిజెపిదే విజయం
- కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్



7 లో..

# బోనాల పండుగకు ముస్తాబవుతున్న పోచమ్మ దేవాలయం

**- రంగశాయిపేట పోచమ్మ గుడి సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**వరంగల్ సిటీ, జూలై 28(ప్రజాజ్యోతి):** శ్రావణమాసంలో గ్రామ దేవతల బోనాలను ఘనంగా నిర్వహించుకోవాలని 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కోరారు. బోనాల పండుగలను పురస్కరించుకొని మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా రంగశాయిపేట పోచమ్మ దేవాలయంలో చేస్తున్న పెయింటింగ్ సుందరీకరణ పనులను సోమవారం స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పరిశీలించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శ్రావణమాసంలో నిర్వహించే బోనాల పండుగలకు రంగశాయిపేటలోని పోచమ్మ దేవాలయం, ఉర్సు చిన్న మహంకాళి దేవాలయం, బేస్తం చెరువు మదేలయ్య దేవాలయంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా పెయింటింగ్ పనులను చేయిస్తున్నామని తెలిపారు. బుధవారం రోజున రంగసాయిపేట పోచమ్మ దేవాలయంలో, చిన్న మహంకాళి దేవాలయంలో శాలివాహన, వడ్ల, కమ్మరి కులస్తులవారు తొలి బోనాలను సమర్పిస్తున్నారని అన్నారు. వీరు తొలి బోనాలు సమర్పించినాక డివిజన్ ప్రజలందరూ ప్రతి ఆది, బుధవారలలో బోనాలు సమర్పించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా మదేలయ్య దేవాలయంలో రజక కులస్తులు శుక్రవారం రోజున బోనాల పండుగను నిర్వహించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట పోచమ్మ దేవాలయ శాలివాహన పూజారులు, కమ్మరి, వడ్రంగి, రజక కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రౌడీ షీటర్ కోతి సురేష్ అరెస్ట్

**వరంగల్ సిటీ, జూలై 28(ప్రజాజ్యోతి):**పలు కేసుల్లో నిందితుడిగా ఉండి ప్రజలను బెదిరించి, భయభ్రాంతులకు గురి చేస్తూ, పోలీసులకి దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న నగరంలోని కరీమాబాద్ కు చెందిన వ%శీ%చనగిరి సురేష్ అలియాస్ కోతి సురేష్ అనే రౌడీషీటర్ ను సోమవారం మిల్స్ కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం రిమాండ్ కొరకు మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచటం జరిగింది. జూలై 6వ తేదీన కరీమాబాద్ బీరన్న బోనాల సందర్భంగా స్థానికంగా ఓ యువకుడి ఇంట్లో తన అనుచరులతో చొరబడి దాడి చేసిన కేసులో ఇతను నిందితుడు. అప్పటి నుండి తప్పించుకు తిరుగుతున్న అతడిని మిల్స్ కాలనీ పోలీస్ కు సోమవారం చాకచక్యంగా అరెస్ట్ చేయటం జరిగింది. ఇతను గతములో హత్యాయత్నంతో సహా పలు దాడి కేసులలో నిందితుడు. ప్రజలను తాను రౌడీ అంటూ భయపెట్టి ఆకారంగా వారిపై దాడి చేసే తీవ్ర నేరస్వభావం కలిగినటువంటి వ్యక్తి అని తెలిపారు. ఈ సందర్భంగా మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ ప్రజలు ఎవరు రౌడీలకి భయపడవలసిన అవసరం లేదని, ఏ విషయం అయినా నిర్భయంగా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. అలాగే రౌడీషీటర్ల మీద అనుక్షణం పోలీస్ వారి నిఘా ఉందని, వారు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన దాని పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు.



## నార్కోటిక్ డిఎస్పిగా పి రమేశ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

**వరంగల్ సిటీ, జూలై 28(ప్రజాజ్యోతి):**వరంగల్ నార్కోటిక్ పోలీస్ స్టేషన్ డీఎస్పీగా పి రమేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన డీఎస్పీ కే సైదులు టీ.జీ.ఏ.ఎన్.బీ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో టీ.జీ.ఏ.ఎన్.బీ హెడ్ ఆఫీస్ హైదరాబాద్ లో పనిచేస్తున్న పి. రమేష్ కుమార్ వరంగల్ నార్కోటిక్ డీఎస్పీ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి వరంగల్ నార్కోటిక్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన బాదం ప్రవీణ్

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల నూతనంగా ఎన్నికైన రేగ కళ్యాణిని సోమవారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు అసోసియేషన్ సభ్యులు కళ్యాణికి పుష్ప గుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కళ్యాణితో బాదం ప్రవీణ్ మార్కెట్ కు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, మార్కెట్ సెక్రటరీ సోనియా లకు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోవిందరావుపేట పిఎసిఎస్ చైర్మన్ ఎల్లారెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్,ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



# మైనారిటి బాలికల జూనియర్ కళాశాలలో వైద్య శిబిరం

**- చెంచుకాలనీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ శ్రీకాంత్**






**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల జూనియర్ కళాశాలలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలోసోమవారంవైద్యశిబిరాన్నినిర్వహించారు.వైద్యశిబిరం లో 22 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.జూనియర్ కళాశాల పరిసరాలను గదులను వంటశాలను, కూరగాయల నిల్వలను, ఆహార పదార్థాలు,ఆరోగ్య సిబ్బందితో పరిశీలించి ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని తేమ ఉండే ప్రదేశాలలో కూరగాయలను నిల్వ ఉంచకూడదని కళాశాల సిబ్బందికి డాక్టర్ శ్రీకాంత్ సూచించారు.అనంతరం కళాశాల సిబ్బంది, బాలికలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం, వ్యాయామం, మెడిటేషన్ ప్రాముఖ్యతను గురించి వివరించారు. అదేవిధంగా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామం చెంచు కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల రీజినల్ కోఆర్డినేటర్ సతీష్,కళాశాల ప్రిన్సిపాల్ వందన, పాలంపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ భవ్య,డెమో సంపత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు,పిహెచ్ ఎన్ శోభ,హెల్త్ సూపర్వైజర్ పుష్ప కుమారి,ఆరోగ్య కార్యకర్తలు అనురాధ స్వప్న,ఆశా కార్యకర్తలు , కళాశాల అధ్యాపకులు, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల జూలై 28 ప్రజాజ్యోతి న్యూస్:**
భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని,అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు.సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలోనికలికోటపల్లి,గర్మిళ్లపల్లి గ్రామాల లో ఎమ్మెల్యేపర్యటించారు.టేకుమట్ల మండల కేంద్రం లోని హైస్కూల్ కు రూ.10 లక్షలతో మౌలిక సదుపాయాల కోసం,కలికోటపల్లి గ్రామంలో లో రూ.20 లక్షల తో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, గర్మిళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.అనంతరంవెలిశాల,రామకృష్ణాపూర్(వి),పెద్దంపల్లి, దుబ్యాల,గర్మిళ్లపల్లి,గ్రామాల ఇందిరమ్మ లబ్ధిదారులకు మొత్తం 104 మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని,రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చిపట్టినట్లు అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు.మీ హయాంలోనే విచ్చలవిడిగా ఇసుక దందాలు చేసి,ఇప్పుడు మళ్లీ మీరే ధర్నాలు చేయడంసిగ్గుచేటన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే



తప్పుడు ప్రచారాలుచేస్తున్నారని ఎద్దేవాచేశారు.దొంగే,దొంగ.. దొంగ..అన్న చందంగా ఉందన్నారు.గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పారు.ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ బుద్ది చెపుతారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పిడి లోకిలాల్, తహసిల్దార్ విజయలక్ష్మి,చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, టేకుమట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన వార్తలు అందించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి**




**వరంగల్ సిటీ, జూలై29(ప్రజాజ్యోతి):** పాత్రికేయులు విశ్వసనీయతతో కూడిన విశ్లేషణాత్మక వార్తలను రాయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. రాష్ట్ర మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో గల తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో వరంగల్ జిల్లా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్యత శిక్షణ ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నిజనిర్ధారణ జర్నలిజంలో ఒక ముఖ్యమైన భాగమనీ, జర్నలిస్టులు కచ్చితంగా నిజాలను నిర్ధారించుకున్న తర్వాతే నిర్భయంగా వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వార్తల గురించి సమగ్ర పరిశోధన చేసి మూలాలను తనిఖీ చేసి, సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించి తదుపరి వార్తలు రాయాలన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన నియమాలను పాటించాలన్నారు. ఖచ్చితమైన నమ్మదగిన సమాచారం అందించడం ద్వారా జర్నలిస్టు సమాజానికి సేవ చేసిన వారు అవుతారు అన్నారు. నైతిక విలువలు పారదర్శకత కలిగిన వార్తలు రాసినప్పుడే జర్నలిస్టులపై ప్రజలకు గౌరవం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వార్తల సేకరణ సులభమవుతుందన్నారు. భవిష్యత్తులో పత్రికల నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించనుందన్నారు. జెడ్పి సీఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తూ వార్తలు సేకరించాలన్నారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో వార్త వైరల్ గా మారుతోందని, సామాజిక మాధ్యమాల్లో ఒకే అంశాన్ని పదే పదే ప్రచారం చేస్తూ అబద్దాన్ని నిజం చేసేందుకు పోటీ పడుతున్నారని, ఈ నేపథ్యంలో పాత్రికేయులు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డేటా జర్నలిజం గురించి తెలుసుకోవాలన్నారు. రెండో రోజు జరిగిన శిక్షణ తరగతుల్లో 99 టీవీ స్టేట్ బ్యూరో తోట భావనారాయణ గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియాపై వివరించారు. పరిశోధనాత్మక కథనాల చీఫ్ ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి పరిశోదాత్మక కథనాలు, నేర వార్తలు, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్ తదితర అంశాల గురించి కూలంకశంగా వివరించగా, దిశ దినపత్రిక చీఫ్ ఎడిటర్ మార్కండేయ వార్త కథనాలు, ప్రత్యేక కథనాలను రాసే సమయంలో పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి వివరంగా తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన పాత్రికేయులకు ముఖ్య అతిధులు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేష్ రెడ్డి, డబ్ల్యూజేఐజేయు అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, డిపిఆర్ఓ అయూబ్ అలీ, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ వరుణ్, పాత్రికేయులుతదితరులు పాల్గొన్నారు.

# యూ.పీ.ఎస్.సి ధర్నాను విజయవంతం చేయండి

**- ఆగస్టు 1న హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద మహాధర్నా**



**వరంగల్ సిటీ, జూలై 29 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగే మూడు దశల పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు నన్నెబోయిన తిరుపతి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుబేదారి ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన యూ.ఎస్.పి.సి వరంగల్, హన్మకొండ జిల్లాల స్టీరింగ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు.ఎస్.పీ.సి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, అర్హతలేని డీఈఓ లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఒ 2,3,9,10 లను రద్దు చేసి జిఒ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన ఫైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు ఏ శ్రీనివాసరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్, కదారి భోగేశ్వర్, పెండం రాజు, సుజన్ ప్రసాదరావు, కట్కూరి శ్రీనివాస్, ఆకుల గోవిందరావు, గోడిశాల సత్యనారాయణ, వెంకటేశ్వర్లు రాజయ్య, జి ఉప్పలయ్య, కే శ్రీనివాస్, డి మహేందర్ రెడ్డి, జె గోవర్ధన్,పి జగన్మోహన్, మహేందర్ రావు, ఏ మల్లయ్య, బి మహేందర్ రావు మొదలగువారు పాల్గొన్నారు.

# మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు, అధికారులు



**వరంగల్ సిటీ,జూలై 29 (ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి జన్మదినం సందర్భంగా సోమవారం బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి, బల్దియాలోని వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, ఉన్నత అధికారులు అధికారులు, సిబ్బంది సోమవారం ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్స్ లో పూల మొక్కలు పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి కార్పొరేటర్లు అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా పరిధిలోని కార్పొరేటర్లు పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, గుండు చందన పూర్ణచందర్, బసవరాజు శిరీష శ్రీమాన్, పోషాల పద్మ స్వామి, మరుపల్ల రవి, జన్ను శిబారాణి అనిల్, సిరంగి సునీల్ కుమార్, ఈదురు అరుణ, తూర్పాటి సులోచన, జక్కుల రజిత, ఆడెపు స్వప్న, గుగులోత్ దివ్యరాణి, నల్ల స్వరూప రాణి, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, గుజ్జుల వసంత, ఇమ్మడి లోహిత తదితర కార్పొరేటర్లు, బల్దియా ఉన్నతాధికారులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు లైబ్రరీ పుస్తకాలు పంపిణీ

**- ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**



**వాజేడు, జూలై 28, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పంపిణీ చేసిన లైబ్రరీ పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. వాజేడు మండలంలోని 38 పాఠశాలలకు లైబ్రరీ పుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం అందజేశారు. అనంతరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని, చదివే అలవాటును అలవర్చుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పుస్తకాలు చదవడం ద్వారా పిల్లలు కొత్త పదాలు నేర్చుకుంటారని, భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయని, వారి ఊహాశక్తిని పెంచుకుంటారని, పిల్లలు కొత్త పదాలు, భావనలు, ప్రపంచం గురించి తెలుసుకోవడానికి సహాయపడతాయని అన్నారు. అలాగే లైబ్రరీ పుస్తకాలను సక్రమంగా ఉపయోగించి విద్యార్థులు చదివే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

# ములుగుపల్లిలో వైద్య శిబిరం



**మహాముత్తారం,జూలై 28. ప్రజాజ్యోతి :**ములుగుపల్లి గ్రామపంచాయతీ నందు సోమవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ హేమలత ఏఎన్ఎం లు శారద సంధ్య పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ ఆశ కార్యకర్తలు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట జూలై 28 ( ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా జీడిగడ్డతండ గ్రామానికి చెందిన భూక్య బిబ్లీ ఇల్లు కూలిపోగా నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కూలిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు కూలిపోయిన విషయాన్నీ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఏమ్మెల్యే సహకారంతో బాధితురాలి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తామని బాధితురాలికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లారెడ్డి జీడిగడ్డతండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు బొంద్యాలు,సీనియర్ నాయకులు సుదన్ రెడ్డి,బిక్షపతి,గుగులోతు శ్రీను,భూక్య శ్రీను,గుగులోతు లచ్చిరాం,గుగులోతు వీరాస్వామి,భూక్య రాములు,గుగులోతు హరి,గుగులోతు నర్సింహా,నునావత్ విష్ణు,నునావత్ రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన హింగే భాస్కర్



ఎల్కతుర్తి జూలై 28 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండల కేంద్రంలో టి ఆర్ ఆర్ ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ. గతంలో ఎల్కతుర్తి హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధ మండలంగా ఉండేది ఇప్పుడు భీమదేవరపల్లి ఎల్కతుర్తి రెండు మండలాలను నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఎల్కతుర్తిని మంజూరు చేస్తూ జీవో జారీ చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ కి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ హుజురాబాద్ లో ఉన్నందున ఇంతక మునుపు రైతులు ఇబ్బంది పడేవారని ఇకపై రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించిన పంటను ఎల్కతుర్తి మార్కెట్లో తరలించవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు.

## సీఎం ని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కవిత కి లేదు

### బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్



చెన్నారావుపేట జూలై 28 ( ప్రజా జ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే అర్హత స్థాయి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లేదని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు... పాత మొగ్గు పురం గ్రామంలో పోచమ్మ బోనాలు ఏర్పాటులో భాగంగా ఆమె మాట్లాడుతూ రైతుల పట్ల ముందు చూపు లేదని విమర్శించడం తగదని ఆయన అన్నారు..గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఉచితంగా యూరియా అందిస్తానని మాట ఇచ్చి రైతులను మోసం చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని రైతుల పట్ల చిత్తశుద్ది లేనిది ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్దేనని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం లో యూరియా సమృద్ధిగా లభిస్తుందని రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్ర మంత్రివర్యుని కలిసి రాష్ట్రానికి రావలసిన వాటాని పంపించాల్సిందేనని ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి కేంద్రంతో కొట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించే దమ్ము ధైర్యం లేక రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం తగదని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతు రుణమాఫీ రైతు భరోసా అందించారని రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్దిని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని నన్నెబోయిన రమేష్ యాదవ్ అన్నారు.

## ఉపాధి హామీలో రైతులకు ఉపయోగపడే వ్యక్తిగత పనులు

### - మహిళా శక్తిలో సైతం వ్యక్తిగత పనులకు అవకాశం- ఎంపిడిఓ మూడ్ రాజు,ఏపీఓ మాలోత్ రాజు



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ఉపాధి హామీ,ఇందిరా మహిళా శక్తిలో భాగంగా కొత్త పనులు రైతులకు ఉపయోగపడే వ్యక్తిగత పనుల మీద ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుందని ఎంపీడీఓ మూడ్ రాజు , ఏపీఓ మాలోత్ రాజు తెలిపారు.సోమవారం వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో సుస్థిర ఆస్తుల కల్పన జరగాలని లబ్ధిదారులను గుర్తించి పనులు ఫీల్డ్ లో చేపించి ఇట్టి పనులు ఉపయోగపడేలా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారని అన్నారు. గతంలో కమ్యూనిటీ పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేదని,ప్రస్తుతం వ్యక్తిగత పనులను ముందుగా చేపించాలని ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. వెంకటాపూర్ మండలానికి ఈ ఆర్థిక సంవత్సరానికి 1. పౌల్ట్రీ షెడ్స్ 10 యూనిట్స్ (100 నాటు కోడి పిల్లలతో) రు.85000,2.పశువుల షెడ్లు 40 యూనిట్స్(3 పశువులు ఉండాలి)రూ.98000,3. గొర్రెలు/మేకల షెడ్లు 20 యూనిట్స్(10 గొర్రెలు/మేకలు ఉండాలి)రూ. 98వేలు,4.కొత్త బావి తవ్వకం 2 యూనిట్స్,రూ. 3 లక్షలు,5.ఇంకుడు గుంతలు 200 యూనిట్స్ రూ. 6500,6.అజోళ్ల పెంపకం 10 యూనిట్స్ రూ.20000,7.వెర్మి/నాడెపు కంపోస్ట్ పిట్స్ 10 యూనిట్స్ రూ.15వేలు,8. ఎస్సీ,ఎస్టీ రైతులకు సేద్యం లో లేని భూమిలో అభివృద్ధి పనులు,పండ్లతోటలు,ఆయిల్ ఫామ్ తోటలు 150 ఎకరాలు మంజూరికి అవకాశం ఉన్నాయి.ఈ పనులు కావాల్సిన వారు వెంటనే మీ గ్రామ పంచాయతీలో కార్యదర్శి / ఫీల్డ్ అసిస్టెంట్ ను లేదా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు.ఆసక్తి ఉన్న రైతులు కింద తెలిపిన ఫోన్ నెంబర్లు వివరాలకు ఎంపీడీఓ రాజు- 9281484905, ఏపీఓ మాలోత్ రాజు - 92814 84774 సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చి కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ ఆక్రమాదారులు



పాలకుర్తి జూలై 28 / ప్రజా జ్యోతి / మండలం లోని ధర్దేపల్లి గ్రామ శివారులోని పాలకుర్తి నుండి తొర్రూరు కు పోయే మెయిన్ రోడ్డు కు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 706 ను 2001 కి ముందు ప్రభుత్వ భూమిగా ఉన్న భూమిని గ్రామ పట్వారి తో పట్టా భూమిగా మార్చుకొని దర్దేపల్లి గ్రామ మాజీ రైత్ కోఆర్డినేటర్ తాడెం రవి, జలగం సోమ నరసయ్య, మండల కేంద్రానికి చెందిన కమ్మ గాని కుమార్ రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా కబ్జా చేస్తున్నారని సోమవారం జెసిపి లతో భూమిని సదును చేస్తున్నారని దడదపల్లి నివాసి సుదాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిని ప్రభుత్వ అధికారులు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ తక్షణమే స్పందించి ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కబ్జాదారుల చేతిలోకి పోకుండా కాపాడాలని ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం అమలులో ప్రభుత్వ జాప్యం విద్యార్థులకు శాపం

### కుల ధ్రువీకరణ పత్రాలలో అమలు కాని ఎస్సీ వర్గీకరణ

### విద్యా సంవత్సరం ప్రారంభమై నష్టపోతున్న ఎస్సీ విద్యార్థులు.

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు.



ఎల్కతుర్తి జూలై 28 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు గవర్నర్ ఆమోదం పొంది చట్ట రూపంలోకి వచ్చి వంద రోజులు పూర్తికావస్తున్న చట్టం అమలుకు నోచుకోవడం లేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీము అక్తర్ కమిషన్ సిఫార్సులను రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపిన అనంతరం ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర గవర్నర్ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాజముద్ర వేసి గెజిట్ విడుదల చేశారు అప్పటినుండి చట్టం అమలులోకి వచ్చి 100 రోజులు పూర్తికావస్తున్నప్పటికీ ప్రభుత్వ జాప్యం కారణంగా నేటికీ అమలు కావడం లేదని విమర్శించారు ఈ విద్యా సంవత్సరం నుండి అమలు అవుతుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశ మిగులుతుంది తహసిల్దార్ కార్యాలయాలలో కుల ధ్రువీకరణ పత్రాలలో ఎస్సీ వర్గీకరణ ఇప్పటివరకు అమలు కాకపోవడం రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి కారణమన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసి విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండే న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి బొంకూరి రాజు డిమాండ్ చేశారు.

## శ్రావణమాసం ఎఫెక్ట్..సంఘమేశ్వర దేవాలయానికి పోటెత్తిన భక్తులు



సంగెం,జూలై28(ప్రజాజ్యోతి): మండలకేంద్రంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సంఘమేశ్వరస్వామి దేవాలయంలో పవిత్ర మాసమైన శ్రావణమాసం మొదటి సోమవారం రోజున భక్తులు అభిషేకలు అర్చనలు చేసుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. అనంతరంపాడిపంటలు వ్యాపారాలు చక్కగా జరగాలని వేడుకున్నట్టు భక్తులు ఆనందాన్ని తెలిపారు.

# విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం

## తొర్రూరు ఎంఈఓ బుచ్చయ్య




**తొర్రూరు, జులై 28 ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు రమేష్ నాయక్ అండగా నిలవడం అభినందనీయమని తొర్రూరు ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని వెలికట్ట శివారు పెద్ద మంగ్య తండ గ్రామపంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్,శారద ఐటిఏ కళాశాల కరస్పాండెంట్ జాటోత్ శారద రమేష్ నాయక్ సహకారంతో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, కుర్చీలను ఎంఈఓ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకుస్థానికులుముందుకురావడంఅభినందనీయమన్నారు. పాఠశాలకు బీరువా, రెండు ఫ్యాన్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సంతోష్, పాఠశాలలో మొక్కలు అందించిన రవి నాయక్, పాఠశాల, గుడి భూమి దాత చిన్న మంగ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీరజ,పాఠశాల హెచ్ఎం మాలతి, ఉపాధ్యాయురాలు ప్రేమ దీపిక,స్థానికులు జాటోత్ రవి నాయక్, జాటోత్ చిన్న మంగ్య, జాటోత్ సంతోష్ నాయక్, తుకారం,అంగన్వాడీ టీచర్లు శాంతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# వ్యాన్ సౌకర్యం కల్పించాలని జియం ఆఫీస్ ముందు ఏఐఎస్ఎఫ్ ధర్నా




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జూలై 28:** భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించాలని జి.ఎం కార్యాలయం ముందు ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సింగరేణి స్కూల్ విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం కల్పించడంలో సింగరేణి అధికారులు విఫలం చెందారన్నారు. ఇప్పటికుడా స్కూల్ వ్యాన్ టెండర్లను పిలవకపోవడం వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం లేక దూర ప్రాంతాల నుండి నడుచుకుంటూ రావడం, ప్రైవేటు ఆటోలో డబ్బులు పెట్టుకొని ఇబ్బందులు ఎదుర్కొంటూ రావడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వాహనాల్లో స్కూలుకు వస్తున్న విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. సింగరేణి పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని అవి వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊకోమని హెచ్చరించారు. వెంటనే సింగరేణి యాజమాన్యం స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ ఓ టు జి ఎం కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దొంతరబోయిన అజయ్ మేడి శేఖర్ జంపాల పవన్ శ్రీకాంత్ నవీన్ అక్షిత వైష్ణవి అనూష నికిత సింగరేణి స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై బీజేపీ దృష్టి



**నెక్కొండ, జూలై 28 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలకు ఎప్పుడు సిద్ధంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నెక్కొండలోని బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు నాయిని అనూష అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి మండల అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన పాలన, సుపరిపాలన, పేదల సంక్షేమ పథకాలు, అలాగే కేంద్ర నిధులు గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని వన్నాల వెంకటరమణ అన్నారు. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో సైనికుడిలా పనిచేయాలని, నెక్కొండ మండలంలో బూత్ స్థాయి నుంచి కార్యకర్తలు కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ప్రభారి కుడికాల శ్రీధర్, ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, సుధానపు సారయ్య, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శులు సూత్రపు శీను, మల్లం మల్లేష్, సీనియర్ నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సింగారపు సురేష్, సురేతాలూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో భారీగా గంజాయి స్వాధీనం

**ఏసీపీ పి.ప్రశాంత్ రెడ్డి**

**నిందితుడిని అరెస్ట్ చేసిన హసన్ పర్తి పోలీసులు**




**హసన్‌పర్తి, జులై-28(ప్రజాజ్యోతి):** భారీ గంజాయి రవాణా ప్రయత్నాన్ని హసన్‌పర్తి పోలీసులు అడ్డుకున్నారు. 30.290 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ.15.14 లక్షలుగా ఉంటుందని పోలీసులు తెలిపారు.సోమవారం రోజున సబ్‌ఇన్స్పెక్టర్ డి.దేవేందర్ సిబ్బందితో కలిసి హసన్‌పర్తి, ఎల్లాపూర్ గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఎల్లాపూర్ గ్రామంలోని హసన్‌పర్తి రోడ్ రైల్వేస్టేషన్ దారిలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా రెండు లగేజీ బ్యాగులతో వెళ్తుండటం గమనించారు. పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించగా అదుపులోకి తీసుకున్నారు.విచారణలో అతడు ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా, మోహన తాలూకా, కర్పాబడి పోస్టు, తలరాయ్ సింగ్ గ్రామానికి చెందిన ఆశిష్ కుమార్ నాయక్ అలియాస్ లిపు నాయక్ (27) అని వెల్లడించారు.ఆశిష్ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం, ఆరు సంవత్సరాల క్రితం జమీర్ అనే వ్యక్తి పరిచయంతో గంజాయి రవాణా మొదలుపెట్టాడు. ఒకసారి ఒడిశాలో బరంపుర జిల్లాలో పోలీసులు పట్టుకుని 9 నెలలు జైలులో గడిపాడు. అనంతరం ప్రశాంత్ మాలిక్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకే గంజాయి కొని, మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన మహాదేవ్ కాలేకు అధిక ధరకే అమ్మి లాభం పొందుతున్నాడు.ఇటీవల 24-07-2025న ప్రశాంత్ మాలిక్ వద్ద నుంచి 30.290 కిలోల గంజాయి (15 ప్యాకెట్లు, ఒక్కొక్కటి 2 కిలోల బరువు) రూ.45 వేలకే కొనుగోలు చేశాడు. కోణార్క్ రైలులో తీసుకువచ్చే ప్రయత్నం చేశాడు. వరంగల్ రైల్వేస్టేషన్ వద్ద పోలీసులు తనిఖీలు చేస్తున్నారని తెలుసుకొని, వరంగల్ పరిసరాల్లో రెండు రోజుల పాటు దాక్కున్నాడు.సోమవారం ఉదయం మహారాష్ట్రకు వెళ్లేందుకు హసన్‌పర్తి రైల్వేస్టేషన్ వైపు వెళ్తుండగా, ఎల్లాపూర్ గ్రామంలోని సహాయ మాతా దేవాలయం(చర్చి) దగ్గర పోలీసులు అరెస్ట్ చేశారు.స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ కిలోకు రూ.50,000 చొప్పున రూ.15,14,500 అని ఏసీపీ పి.ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

# అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి జూలై 28 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గంగిశెట్టివెంకటయ్య అనారోగ్య కారణంతో సోమవారం తొర్రూరు లోని తన స్వగృహంలో మరణించగా రాయపర్తి మండల నాయకులు పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఘన నివాళులు అర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి రాయపర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య,మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లేతకుల సుమతి-యాదవ రెడ్డి మండల నాయకులు:- ఉల్లెంగుల నర్సయ్య,చిర్ర మల్లయ్య,తుమ్మ భూపాల్ రెడ్డి,పరుపాటి రాజిరెడ్డి, పగిడిపల్లి భీమారెడ్డి,బొమ్మినేని రాజన్న,కోలా అనిల్,చిర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం మండలంలో యూరియా లభ్యత పర్యవేక్షణ అదనపు కలెక్టర్

**గణపురం ప్రజాజ్యోతి జులై 28:** జిల్లా అదనపు కలెక్టర్ పి. అశోక్ కుమార్ గణపురం మండలాన్ని సందర్శించి యూరియా లభ్యత పంపిణీని తనిఖీ చేశారు. ఆయనతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు జిల్లా సహకార అధికారి ఎం. వాల్య నాయక్ మండల వ్యవసాయ అధికారి డి. ఇలయ్య సోసైటీ గణపురం సీఈఓ ఉన్నారు.గోదాముల తనిఖీలో యూరియా నిల్వలు సరిపడుగా ఉన్నాయని అధికారులు తెలిపారు.ఇప్పటి వరకు 405 బస్తాల యూరియా అందుబాటులో ఉంది. పంపిణీ పా ఎస్ యంత్రం ఆధార్ ధృవీకరణతో పారదర్శకంగా జరుగుతోంది.రైతులు ఆందోళన చెందకండి, విధి ప్రకారం యూరియా పొందాలని



అధికారులు సూచించారు. పంట సీజన్ కోసం సరైన సమయంలో ఎరువులు అందించేందుకు యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ తొలి సోమవారం పూజలు

**- భక్తులతో కిక్కిరిసిన ఆలయం - స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**

**- భవాని అమ్మవారికి తాంబూలాలు సమర్పించిన మహిళలు**

**గణపురం ప్రజాజ్యోతి జులై 28:** శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం



అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- ట్రాక్టర్ ఇసుక రవాణకు 1500 కంటే ఎక్కువ ఛార్జ్ చేస్తే చర్యలు**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**




**రాజన్న సిరిసిల్ల, జూలై-28 (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు.జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలనిప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా, నీరు నిల్వ ఉంటుందా, విద్యార్థులకు అందించే ఆహార , త్రాగునీటి నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయ అభివృద్ధికి నగదు అందజేత




**గణపురం ప్రజాజ్యోతి జులై 28 :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి వారికి శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతుల. కుమార్తె అయినా కట్కూరి అశ్విని జ్ఞాపకార్ధంగా ఆలయ అభివృద్ధి కొరకు 10.116 రూపాయలను ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ హై స్కూల్‌లో మాక్ ఎలక్షన్స్ ఘనవిజయం



**గణపురం ప్రజాజ్యోతి జూలై 28:** గణపురం మండల కేంద్రం లో శ్రీనారాయణ హై స్కూల్‌లో శనివారం మాక్ ఎలక్షన్స్ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా శాంతియుతంగా నిర్వహించబడ్డాయి. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరగగా, ఉపాధ్యాయుల సమక్షంలో లెక్కింపు పనులు జాగ్రత్తగా చేపట్టారు.ఈ ఎన్నికల ఫలితాల ప్రకారం, హెడ్ గర్ల్‌గా ఎస్.సాయి సహస్ర, హెడ్ బాయ్‌గా ఏ. అభిరామ్ విజయం సాధించారు. అలాగే ఎస్ పి ఎల్ గా ఎన్. వైష్ణవి, డీస్పీలు గా పి. నిశాంత్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రీ నారాయణ హై స్కూల్ చైర్మన్ (శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల అధినేత) నాగనబోయిన రవి మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నియమశ్రద్ధ, బాధ్యతా భావం పెంపొందించడంలో తోడ్పడతాయి. విజేతలు మిగిలిన విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారు," అని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ప్రిన్సిపాల్ శ్రీ శశిధర చారి, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ శ్రీమతి స్వప్న చారి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల, జూలై 28, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం రోజు పరకాల మున్సిపాలిటీ పరిధి లోని 03వ వార్డులో అడ్డగట్ల కిరణ్ మై-దాస్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 03వ వార్డు వార్డ్ ఆఫీసర్ మాధవి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరకాల పట్టణ ఓబీసీ చైర్మన్ ఆలేటి రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ విజయకేతనం ఎగురవేయాలి

**జిల్లా బీజేపీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి**

**వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు బిజెపిదే విజయం**


**కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్**





**పరకాల, జూలై 28, (ప్రజాజ్యోతి)**
భారతీయ జనతా పార్టీ హన్మకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలో మారుతీ గార్డెన్స్ లో ఎరుకల దివాకర్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతితులుగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావులు హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంత్ లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, స్థానిక సంస్థల నడికుడ మండల ఎన్నికల ప్రబారి మార్త బిక్షపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గోగుల రాజిరెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సింగవేనా రవీందర్ యాదవ్ , మండల ప్రధాన కార్యదర్శిలు తిప్పారాపు సుధీర్ దండు సురేష్, మండల పదధికారులు, జిల్లా పదాధికారులు , బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎంసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడి సన్మానం



**పరకాల, జూలై 28, (ప్రజాజ్యోతి)**
ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల జిల్లా పోరం అధ్యక్షుడిగా ఎన్నికైన పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని సోమవారం పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు పంచగిరి జయమ్మ, చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, దుబాసి వెంకటస్వామి, బుర్ర రాజమౌళి, నల్లెల్ల అనిల్ కుమార్, మెరుగు శ్రీశైలం, బండి సదానందం గౌడ్, మడికొండ శ్రీను, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు నూతన వాహనాల ప్రారంభం : కమిషనర్ సుష్మ






**పరకాల, జూలై 28, (ప్రజా జ్యోతి)**
పురపాలక సంఘం పరకాలలో 15 ఆర్థిక సంఘం టైడ్ గ్రాండ్ ద్వారా 47.74 లక్షల వ్యయంతో ఒక జెసిపి, 87.55 లక్షలతో ఆరు స్వచ్ఛ ఆటోలను కొనుగోలు చేయడం జరిగిందని పరకాల మున్సిపల్ కమిషనర్ కే.సుష్మ తెలిపారు. వారు మాట్లాడుతూ మంగళవారం వాహనాలను ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు.

అదేవిధంగా కార్యాలయంలో మొక్కలు నాటి వంద రోజుల కార్యచరణలో భాగంగా మహిళా సంఘాలకు మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ , మహిళా ఉత్పత్తులను పరిశీలించడం జరుగుతుంది. మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి దుస్తుల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# భారతి చారిటబుల్ ట్రస్ట్‌కు ఘనసన్మానం



**హనుమకొండ జిల్లా ప్రతినిధి , జూలై 28, (ప్రజాజ్యోతి):**
బాల వికాస్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఆరోగ్య మిత్ర, లిబర్టీ ఫౌండేషన్, లీడ్ ఫౌండేషన్ మరియు రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ను స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమం సేవలను గుర్తించి వింగ్స్ ఆఫ్ ఫైర్ ఎక్సెలెన్స్ అవార్డు-25 తో ఘనంగా సత్కరించడం జరిగినది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం

**సుల్తానాబాద్ జులై 28(ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని గర్రెపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష ఆదరణ లభించింది. రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో ఆస్పత్రి టెక్నీషియన్ ప్రభాకర్ 230 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అందులో 39 మంది రోగులను కంటి ఆపరేషన్ కొరకు ఎంపిక చేసి ఉచిత రవాణా, భోజన సదుపాయం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు, స్థానిక ఎంపీడీవో, మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహనను పెంచుకోవడానికి ఈ ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. 'సర్వేంద్రియానం నయనం ప్రధానం' శరీరంలోని కళ్ళు అతి ముఖ్యమైనవని, కంటి సమస్యలను ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా, డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకుని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న రోగులతో పాటు స్థానిక ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను అభినందిస్తూ.. కృతజ్ఞతలు తెలిపారు. ఈ




కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, స్థానిక ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, 320జి జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్లు మాటేటి శ్రీనివాస్, జూలూరి అశోక్, పూర్వ అధ్యక్షులు గజబింకార్ జగన్, దీకొండ భూమేష్ సభ్యులు పూసాల సాంబమూర్తి, తమ్మనవేణి సతీష్, పిట్టల వెంకటేశం, ఆడెపు సదానందం, నాగమల్ల ప్రశాంత్, చకిలం వెంకటేశ్వర్లు, ఏనుగు నరేందర్ రెడ్డి, కన్న రమేష్ గౌడ్, ఆసంపల్లి శ్రీను స్థానిక నాయకులు పడాల అజయ్ గౌడ్, కల్లపల్లి జానీ, పులి వెంకటేశం, సమీన్ల శ్రీనివాస్ రావు, కొమురవెల్లి చక్రధర్ వెంకన్న పటేల్, సత్యనారాయణరావు,పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటిన ఖని విద్యార్థులు



**గోదావరిఖని , జులై 28(ప్రజా జ్యోతి)**
:జాతీయస్థాయి కరాటే పోటీలలో గోదావరిఖనికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. మేడ్చల్ లో డైనమిక్ షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ లో సేక్రెడ్ హార్ట్ విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శన తో ప్రతిభ చాటారు. 12 సంవత్సరాల విభాగం లో జి.సాన్వి బంగారు పతకం కాటా,కుంటీ ఈ ఎస్.సురక్ష బంగారు పతకం,టి. రిషిత కాంస్య పతకం,మహాలక్ష్మి కాంస్య పతకం,ఆర్ డి కే ఎల్ బ్లాక్ బెల్ట్ విద్యార్థులు కూడా రిఫ్రీ,జడ్జిగా పాల్గొన్నారు. సెన్సే కె. క్రాంతి బ్లాక్ బెల్ట్ 3 డాన్ నేషనల్ రిఫ్రీ,జడ్జి సెన్సే ఎం.అమృత్ సాయి బ్లాక్ బెల్ట్ 2 డాన్ సీనియర్ మాస్టర్ మార్గదర్శకత్వంలో హంచిధన్ కె.మొండయ్య బ్లాక్ బెల్ట్ 8 డాన్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఆల్ ఇండియా చీఫ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.